నైపుణ్యాభివృద్ధి కేంద్రం ప్రారంభిస్తాం..

తెలుగు యూనివర్సిటీ, మార్చి 22 : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నాంపల్లి కేంద్రంలో త్వరలో సమకాలీన కళా ప్రక్రియలకు ఆధునీకతను జోడించి యువతకు స్వయంఉపాధి అవకాశాలు కల్పించే విధంగా కోర్సులు ప్రారంభిస్తున్నట్లు వీసీ ఆచార్య టి. కిషన్‌రావు వెల్లడించారు. తెలుగు వర్సిటీ డిజైన్ విభాగం విద్యార్థులు శుక్రవారం నిర్వహించిన వస్త్రప్రదర్శనశాలను వీసీ కిషన్‌రావు ప్రారంభించారు. తక్కువ రుసుముతో వృత్తి విద్యా కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అంతరించిపోతున్న సంప్రదాయ కళలను విద్యార్థులకు నేర్పించడం ద్వారా స్వయంఉపాధి కల్పించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేశ్ పాల్గొన్నారు.

బాలికలకు కరాటే శిక్షణ

కాచిగూడ, మార్చి 22 : బాలికలు కరాటేను నేర్చుకోవడానికి ముందుకు రావాలని వరల్డ్‌రికార్డ్స్ హోల్డర్, కరాటే మాస్టర్ జీఎస్ గోపాల్‌రెడ్డి అన్నారు. హోలిని పురస్కరించుకుని జీవీఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో 31వ తేదీ వరకు మహిళలు, బాలికలకు ఉచిత కరాటే శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. కరాటే ఆవశ్యకతను వివరిస్తూ మెలకువలను నేర్పిస్తూ, ఆత్మరక్షణకు కరాటేను నేర్చుకోవాలని సూచించారు. శిక్షణ కోసం 9494112424లో సంప్రదించాలని కోరారు.

నీటి కొరత రాకుండా చూడాలి

సమావేశంలో మాట్లాడుతున్న దొంతి నర్సింహారెడ్డి, సాగర్ ధార

జల సంరక్షణ దినోత్సవం సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

చిక్కడపల్లి, మార్చి 22: భవిష్యత్తులో నీటి కొరత ఏర్పడబోతుందని, నీటి కోసం దేశాల మధ్య యుద్ధాలు జరిగే అవకాశం ఉందని ఐఐటీ శాస్త్రవేత్త సాగర్ ధార అన్నారు. ప్రజా శాస్త్రవేత్తలు, చిత్తనూరు ఇథనాల్ కంపెనీ వ్యతరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త సాగర్ ధార మాట్లాడుతూ.. పరిశ్రమల ఏర్పడిన నీటి కాలుష్యం వల్ల క్యాన్సర్ లాంటి రోగాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. పర్యావరణవేత్త దొంతి నరసింహారెడ్డి మాట్లాడుతూ.. నీటి సమస్య పై అసెంబ్లీ, పార్లమెంట్‌లో చర్చ చేయాల్సిన అవరసం ఉందని పేర్కొన్నారు. ఐఐటీ విశ్రాంత శాస్త్రవేత్త కలపాల బాబురావు అధ్యక్షతన వహించిన ఈ సదస్సులో వ్యతిరేక పోరాట కమిటీ నాయకురాలు కవుల సరస్వతి, కేజే రామారావు, కేఎన్‌పీఎస్ రాష్ట్ర నాయకులు డి.చంద్రశేఖర్, పర్యావరణవేత్త ఎమ్.ఏ సత్యనారాయణ రావు, పాలమూరు అధ్యాన వేదిక నాయకులు ఎం.సుదర్శన్, చక్రవర్తి పాల్గొన్నారు.

అపార్ట్‌మెంట్ వాసులతో మాట్లాడుతున్న డిప్యూటీ కమిషనర్ ఖాదర్ మొహినుద్దిన్

జల సంరక్షణ దినోత్సవం సందర్భంగా ..

జల సంరక్షణ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బీఆర్‌అంబేద్కర్ కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్ఎస్ఎస్, విద్యార్థులు జల వనరులు కాపాడుకోవాలంటూ అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ప్రొగ్రామ్ ఆఫీసర్లు కుమార స్వామి, శ్రీదర్, డాక్టర్ పి. మాధవ, అధ్యాపాకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇంకుడు గుంతల పరిశీలన

ముషీరాబాద్, మార్చి 22 : భవన నిర్మాణదారులు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని జీహెచ్ఎంసీ సర్కిల్-15 డిప్యూటీ కమిషనర్ ఖాదర్ మొహినుద్దిన్ సూచించారు. అపార్ట్‌మెంట్ల నిర్వాహకులు విధిగా ఇంకుడు గుంతల నిర్వహణ చేపట్టాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శుక్రవారం ప్రపంచ వాటర్ డేను పురస్కరించుకొని జలమండలి సిబ్బందితో కలిసి ఇంకుడు గుంతలను పరిశీలించిన ఆయన పారిశుధ్య నిర్వహణ తీరును వాకబు చేశారు. స కార్యక్రమంలో జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారులు హఫీజ్, అనిల్ పాల్గొన్నారు.

ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు

బర్కత్‌పురలో వాహనాలను తనిఖీ చేస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్

అంబర్‌పేట, మార్చి 22 : పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో పోలీసులు తనిఖీలు చేస్తున్నారు. డబ్బు, మద్యం, నిషేధిత వస్తువుల రవాణాపై తనిఖీ జరుగుతున్నాయి. సివిల్ పోలీసులు, ఫ్లయింగ్ స్క్వాడ్ ప్రత్యేక చెక్ పోస్టులు ఏర్పాటు చేసి వాహనాలు తనిఖీ చేస్తున్నారు. జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్‌రాస్ ఆదేశాల మేరకు సికింద్రాబాద్ లోక్‌సభ పరిధిలోని అంబర్‌పేట అసెంబ్లీ నియోజకవర్గంలో తొమ్మిది ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీ చేస్తున్నారు. ఒక వ్యక్తి రూ.50 వేలు మాత్రమే తన వద్ద ఉంచుకొని తరలించే వీలుంది. ఎక్కువ ఉంటే ప్రతి రూపాయికి లెక్క చూపాల్సి ఉంటుంది.

ఆటో డ్రైవర్లు సహకరించాలి

నేరాలు, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడంలో ఆటోడ్రైవర్లు పోలీసులకు సహకరించాలని లంగర్‌హౌస్ ఇన్‌స్పెక్టర్ రఘుకుమార్ అన్నారు. శుక్రవారం లంగర్‌హౌస్‌లో ఆటోడ్రైవర్లతో పోలీసులు నేరాల అదుపునకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలీసులకు అన్నివర్గాల నుంచి సహాయసహకారాలు ఉండాలని ఇన్‌స్పెక్టర్ రఘుకుమార్ పేర్కొన్నారు. సమావేశంలో ఎస్సైలు రాఘవేంద్ర, సత్యనరేంద్ర, రాజు, దీపిక, ప్రీతి పాల్గొన్నారు.

- మెహిదీపట్నం, మార్చి 22

కరెంట్ అఫైర్స్‌పై పట్టు సాధించాలి

డాక్టర్ మల్లికను సన్మానిస్తున్న కళాశాల అధ్యాపకులు

చిక్కడపల్లి, మార్చి 22 : బాగ్‌లింగంపల్లి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళాశాలలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ' గ్లోబల్ ఇంపాక్ట్ ఇన్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ 'పై సోషల్ సైన్స్ విద్యార్థులకు సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యావేత్త డాక్టర్ మల్లిక హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ.. సోషల్ సైన్స్ విద్యార్థులు కరెంట్ అఫైర్ మీద పట్టు సాధించాలని సూచించారు. క్రమం తప్పకుండా పరిపాలన విభాగంలో అనుక్రమ విధానాలు అనుసరించాల్సిన వ్యూహాలు, మెలకువలను వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కామర్స్ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్

కాచిగూడ,మార్చి 22 : కామర్స్ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉందని, బ్యాంకింగ్ రంగంపై అవగాహన పెంపొందించుకోవాలని పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ మాజీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అలేఖ్య పుంజల అన్నారు. బద్రుక కళాశాల కామర్స్, ఆర్ట్స్ ఆధ్వర్యంలో సత్రంగ్ ఫెస్ట్-2024 సందర్భంగా రెండు రోజుల కార్యక్రమం ప్రారంభించారు. శుక్రవారం నృత్యకళ, స్వారోత్సవ్, అనుకృతి, మిమిక్రీ, మైమ్, డ్రామా, షర్ట్ ఫిల్మ్ కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ అలేఖ్య హాజరయ్యారు. విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే విషయలను వెలుగులోకి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల పూర్వ విద్యార్థి ఫణింద్ర మడిపు, జేపీ మోర్గాన్‌చేజ్, కళాశాల కార్యదర్శి శ్రీకిషన్ బద్రుక, డైరెక్టర్ జనరల్ అభిరామ్‌కృష్ణ, ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి.వెంకటయ్య, ఎం.జానకీ రాం, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రొఫెసర్ అలేఖ్యను సన్మానిస్తున్న బద్రుక కళాశాల బృందం

నామినేటెడ్ పదవుల్లో అవకాశం ఇవ్వాలి

నామినేటెడ్ పదవుల పంపిణీలో మేరు కులస్తుడనైన తనకు అవకాశం ఇవ్వాలని టీపీసీసీ ఓబీసీ సీనియర్ జనరల్ సెక్రటరీ పొల్కం శ్రీనివాస్ కోరారు. శుక్రవారం బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను సచివాలయంలోని ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. కాంగ్రెస్‌లో 33 ఏండ్లుగా పని చేస్తున్నానని, ఇప్పటి వరకు తనకు ఎలాంటి పదవి లభించలేదన్నారు. తనకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని కోరారు.

- అబిడ్స్, మార్చి 22

ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా..

రంజాన్ మాసంలో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా అధికారులు కృషి చేయాలని హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. శుక్రవారం నానల్‌నగర్ డివిజన్ హకీంపేట్‌లో కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు, నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ.నసీరుద్దీన్‌లతో కలిసి ఎంపీ ప్రార్థనల్లో పాల్గొన్నారు. హకీంపేట్‌లో ప్రజల సమస్యలకు స్పందించిన ఎంపీ అ మాట్లాడుతూ.. ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఐఎం కార్పొరేటర్ల ప్రతినిధులు వజీ ఉజ్జ మాసిద్ధిఖీ, మహ్మద్ హరూన్ ఫర్హాన్, అమీర్ పాల్గొన్నారు. - మెహిదీపట్నం, మార్చి 22

రంజాన్ మాసం సందర్భంగా జంగమ్మెట్ డివిజన్‌లో మజ్లిస్ కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఉపవాస దీక్షలకు చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ హాజరయ్యారు. సాయంత్రం ప్రత్యేక నమాజ్ అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. - చాంద్రాయణగుట్ట,మార్చి 22

రంజాన్ మాసంలో ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు ముస్లింలతో ఆధ్యాత్మికతను పెంచుతాయని ఎంఐఎం కార్వాన్ నియోజకవర్గం యువ నాయకులు అబ్దుల్ సలాం ఖాలేదీ అన్నారు. శుక్రవారం ఎన్ఆర్ఐ బిల్డర్స్ ఇమ్రాన్, జుబేర్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు అబ్దుల్ సలాం ఖాలేది ముఖ్యఅతిథిగా విచ్చేశారు. కార్యక్రమంలో ఎంఐఎం కార్పొరేటర్ ప్రతినిధి మహ్మద్ హరూన్ ఫర్హాన్, నాయకులు అజీజ్ ఖాన్ పఠాన్, షబ్బీర్ ఖాలేది, మహ్మద్ అబ్దుల్ ఫరూఖ్ పాల్గొన్నారు. - మెహిదీపట్నం, మార్చి 22

కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి



కోఠి నేషనల్ హెల్త్ మిషన్ డైరెక్టర్ కర్ణణ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నరసింహ

సుల్తాన్‌బజార్,మార్చి 22 : నేషనల్ హెల్త్ మిషన్ స్కీంలో పనిచేస్తున్న 17 వేల మంది ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ ఇచ్చిన సమ్మెను విరమిస్తున్నట్లు ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ పేర్కొన్నారు. ఏఐటీయూసీ ఇచ్చిన సమ్మె నోటీస్‌పై ఎన్‌హెచ్ఎం డైరెక్టర్ కర్ణన్ స్పందించి రెండు నెలల వేతనాలు చెల్లింపుతో సమ్మెను విరమించినట్టు తెలిపారు. శుక్రవారం ఏఐటీయూసీ నాయకులతో కలిసి కర్ణన్‌ను మర్యాదపూర్వకంగా కలుసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఒకటవ తేదీన జీతాలు అందే విధంగా, రావలసిన ఏడు నెలల పీఆర్సీ బకాయిలను చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేశ్ ఖన్నా,సెకండ్ ఏఎన్ఎం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి శ్యామల,కోశాధికారి పద్మ,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జ్యోతి,తన్వీర్ సుల్తానా,ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాల సుబ్రమణ్యం పాల్గొన్నారు.

దీపాదాస్ మున్షిని కలిసిన సాయికుమార్

మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తానని మత్స్యకార పారిశ్రామిక సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ మెట్టు సాయికుమార్ పేర్కొన్నారు. చైర్మన్‌గా నియమితులైన సాయికుమార్ శుక్రవారం తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీని కలిసి పుష్పగుచ్ఛం అందించి ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ, సీఎం రేవంత్‌రెడ్డి తనపై నమ్మకంతో చైర్మన్ పదవి అప్పగించడంతో వారికి ఋణపడి ఉంటానన్నారు. - అబిడ్స్

అభినందనలు



సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా దానం నాగేందర్‌ను పార్టీ అధిష్టాన వర్గం ప్రకటించడంతో కాంగ్రెస్ నాయకులు ఆయనను కలిసి అభినందనలు తెలిపారు. దానం నాగేందర్ యువసేన రాష్ట్ర అధ్యక్షుడు కర్రె వీరయ్య నాగేందర్‌ను ఆయన నివాసంలో కలిసి యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ప్రసాదం అందజేశారు. - అబిడ్స్

అవకాశం ఇవ్వాలి

అబిడ్స్, మార్చి 22 : పార్లమెంట్ ఎన్నికల్లో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సంతోష్ గుప్తా ప్రయత్నాలు ముమ్మరం చేశారు. పార్టీ అధినాయకులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావులతో పాటు ప్రధాన నాయకులను కలిసి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేసుకుంటున్నట్లు సంతోష్ గుప్తా తెలిపారు. పార్టీకి నమ్మిన బంటుగా ఉన్న తనకు అవకాశం ఇవ్వాలని ఆయన పార్టీ అధిష్టానానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

కవులు ప్రజలను చైతన్యవంతం చేయాలి

కవి సమ్మేళనంలో పాల్గొన్న కొలకలూరి ఇనాక్

చిక్కడపల్లి, మార్చి 22 : కవులు తమ కవిత్వం ద్వారా ప్రజలను చైతన్యవంతం చేయాలని పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ పిలుపునిచ్చారు. ప్రపంచ కవిత దినోత్సవం సందర్భంగా భారతీయ సాహిత్య అనువాద ఫౌండేషన్, విమలా సాహితీ సమితి సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని కళాభారతి సిటీ కల్చరల్ సెంటర్‌లో ప్రముఖ కవి డాక్టర్ బిక్కి కృష్ణ అధ్యక్షతన కవి సమ్మేళనం నిర్వహించారు. డాక్టర్ వి.డి. రాజ్‌గోపాల్ రచించిన 'అక్షరాలు అవే .. భావాలు ఎన్నో ' కవితా సంపుటి పై అతిథులు మాట్లాడారు. ఈ సందర్భంగా కవులు తమతమ కవితలు వినిపించిన అనంతరం నిర్వాహకులు సన్మానించారు. కార్యక్రమంలో ప్రముఖ కవులు డాక్టర్ నాళేశ్వరం శంకరం, జెర్రీ విద్యాధర్, రాజావాసిరెడ్డి మల్లీశ్వరి, శ్రీనివాస్‌గౌడ్, దామోదర చారి పాల్గొన్నారు.

కాచిగూడ రైల్వేస్టేషన్‌లో.. ఎమర్జెన్సీ రిలీఫ్ సెంటర్ ప్రారంభం

మాట్లాడుతున్న పీసీఎండీ డాక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్ఎం లోకేశ్ విష్ణోయ్, డాక్టర్లు అనూరాధ, కీర్తికర్‌రెడ్డి

కాచిగూడ,మార్చి 22: రైల్వే ప్రయాణికులకు ఆరోగ్యపరమైన సౌకర్యాలను కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ప్రిన్సిపల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సి.కె.వెంకటేశ్వర్లు తెలిపారు. టీఎక్స్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో కాచిగూడ రైల్వేస్టేషన్‌లో ఎమర్జెన్సీ రిలీఫ్ సెంటర్‌ను డాక్టర్ వెంకటేశ్వర్లు, హైదరాబాద్ డివిజన్ డీఆర్ఎం లోకేశ్ విష్ణోయ్, చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ కె.అనురాధ, టీఎక్స్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ కీర్తికర్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సి.కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రయాణికుల కోసం ఈ ఎమర్జెన్సీ రిలీఫ్ సెంటర్ 24 గంటల పాటు అందుబాటులో ఉంటుందన్నారు. అదే విధంగా.. ప్రయాణికులకు ఈఎంఆర్ వైద్య సదుపాయాన్ని అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ వైద్య సేవలను రైల్వే ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో స్టేషన్ డైరెక్టర్ కె.బాలాజీ, హైదరాబాద్ పీఆర్ఐ శైలేందర్ కుమార్, సీహెచ్ఐ జగన్‌మోహన్‌రెడ్డి, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వేణుగోపాల్, సెకండ్ హార్ట్ ఫిజియో ఫౌండేషన్ డాక్టర్ అర్చన పాల్గొన్నారు.

ఇంటాస్ ఫౌండేషన్ విరాళం

ఉస్మానియా దవాఖానకు ఇంటాస్ ఫౌండేషన్ సంస్థ సీఎస్ఆర్ కార్యక్రమాలలో భాగంగా రక్త నిధికి అవసరమయ్యే పరికరాలను విరాళంగా అందజేయడం అభినందనీయమని సూపరింటెండెంట్ డాక్టర్ బి నాగేందర్ పేర్కొన్నారు. శుక్రవారం మైస్ 40 డిగ్రీల సెంటీ గ్రేడ్ సామర్థ్యం కలిగిన డీప్ ఫ్రీజర్, రెండు నుంచి ఆరు డిగ్రీల సెంటి గ్రేడ్ సామర్థ్యం కలిగిన బ్లడ్ బ్యాంక్ రీఫ్రిజరేటర్‌లను విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ సూపరింటెండెంట్ డాక్టర్ త్రివేణి, సీఎన్ అడ్మిన్ ఆర్ఎంవో డాక్టర్ శేషాద్రి, అనస్థీషియా విభాగాధిపతి డాకట్ట్ పాండు నాయక్, ఆర్ఎంవో అనురాధ, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ పాల్గొన్నారు. —సుల్తాన్‌బజార్,మార్చి 22

తమ సమస్యలు పరిష్కరించాలని సెక్యూరిటీ అండ్ ఔట్‌సోర్సింగ్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రభుత్వ సలహాదారు వేణుగోపాలరావుకు వినతిపత్రం సమర్పించారు. ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ యాజమాన్యానికి ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్, ప్రభుత్వ టెండర్లలో జరుగుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ఇందిరా శోభన్, అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీకాంత్ జాదవ్, ప్రధాన కార్యదర్శి సిరూర్ బాలరాజు కోరారు. - ముషీరాబాద్

నేటి నుంచి న్యాయవాదుల క్రీడాపోటీలు

నాంపల్లి కోర్టులు, మార్చి 22(నమస్తే తెలంగాణ) : తెలంగాణ న్యాయవాదుల పరస్పర సహాయక సహకార సంఘం రజతోత్సవాలలో భాగంగా 23, 24 తేదీల్లో న్యాయవాదులకు క్రీడాపోటీలను నిర్వహించారు. కబడ్డీ, వాలీబాల్. టేబుల్‌టెన్నీస్, చెస్, క్యారమ్స్, బాడ్మింటన్, 100 మీటర్ల పరుగు పందెం, మహిళా న్యాయవాదులకు క్రికెట్ పోటీలను ని ర్వహించినట్టు స్పోర్ట్స్ కమిటీ కన్వీనర్ మణికొండ ప్రవీణ్ వెల్లడించారు. శనివారం ఉదయం ఎనిమిది గంటలకు తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులచే క్రీడా పోటీలను ప్రారంభిస్తారని తెలిపారు. ఆదివారం సాయంత్రం 5 గంటలకు ముగింపు కార్యక్రయం ఉంటుందని తెలిపారు. హైకోర్టు న్యాయమూర్తిచే బహుమతులను అందజేస్తారు. సమావేశంలో అధ్యక్షులు ఆలుగడ్డల అనిల్ కుమార్, కార్యదర్శి పొలిశెట్టి రవి, ఉపాధ్యక్షులు ఆకుల మాణిక్‌ప్రభు, వినోద్ కుమార్, అనిల్ నల్సికర్ పాల్గొన్నారు.

గొలుసును ఇచ్చేందుకు వచ్చి .. కుప్పకూలిన వృద్ధుడు మృతి

అబిడ్స్, మార్చి 22: బంగారు గొలుసును బాధితురాలికి అప్పగించేందుకు వచ్చిన ఓ వృద్ధుడు మృతి చెందిన ఘటన షాహినాయత్‌గంజ్ పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. ఈ వివరాలను సౌత్-వెస్ట్ జోన్ డీసీపీ డి. ఉదయ్‌కుమార్ రెడ్డి, గోషామహల్ ఏసీపీ వెంకటేర్‌డ్డి, షాహినాయత్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ ఎల్.బాలు చౌహాన్ వెల్లడించారు. నల్లకుంట నివాసి మేఘన హైకోర్టులో విధులు నిర్వహిస్తున్నది. శుక్రవారం ర్యాపిడోలో ఆటో బుక్ చేసుకుని బయలు దేరింది. ఆటో దిగి చూసుకోగా.. మెడలోని 12 గ్రాముల బంగారు గొలుసు కనిపించలేదు. ఆటోలో పడిపోయిందన్న అనుమానం వచ్చి భర్త రాకేశ్‌కు ఫోన్ చేసింది. రాకేశ్ ఆటోడ్రైవర్ తరుణ్‌కు ఫోన్ చేయగా.. గొలుసు ఆటోలో పడిందని చెప్పాడు. తాను బేగంబజార్‌లో ప్రయాణికులను ఎక్కించుకోగా.. వారు ఆటోలో గొలుసు చూశారని, వారు తీసుకుని వెళ్లారని, వారి ఫోన్‌నంబర్ ఉన్నదని చెప్పాడు. దీంతో తరుణ్ వారికి ఫోన్ చేసి ఇంటికి వెళ్లగా.. ఆటోలో ప్రయాణించిన బేగంబజార్‌కు చెందిన గోవిందర్‌రాం సోని (70) వద్ద గొలుసు ఉన్నదని, అతడు బయటకు వెళ్లారని చెప్పారు. రాగానే పంపిస్తామని కుటుంబ సభ్యులు చెప్పి.. ఆయనకు సమాచారమిచ్చారు. గోవిందర్‌రాం సోని పోలీసుల సమక్షంలో బాధితులకు గొలుసును అప్పచెప్పాలని నిర్ణయించుకుని.. పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నాడు. బాధితులకు అప్పగించిన కొద్ది నిమిషాల తర్వాత గుండె నొప్పి రావడంతో కుప్ప కూలిపోయాడు. వెంటనే ఉస్మానియా దవాఖానకు తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారని డీసీపీ తెలిపారు. ఈ విషయమై సీసీ ఫుటేజ్‌లను కుటుంబ సభ్యులకు చూపించగా వారు ఆయన అనారోగ్యంగా ఉన్నారని తెలిపారన్నారు. ఇలా జరుగడం విచారకరమని డీసీపీ పేర్కొన్నారు. మృతదేహానికి పోస్ట్‌మార్టం నిర్వహించి బంధువులకు అప్పగించినట్లు తెలిపారు.

మందకృష్ణ మాదిగ బీజేపీ నాయకుడా..ఎమ్మార్పీఎస్ నాయకుడా తేల్చుకోవాలని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రాంచెందర్, వర్కింగ్ చైర్మన్ బేర బాలకిషన్ ప్రశ్నించారు. శుక్రవారం లోయర్ ట్యాంక్‌బండ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో మాల సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ ఎస్.నాను, హైదరాబాద్ చైర్మన్ ఉత్తమ్, సుమన్, వర్కింగ్ చైర్మన్ సత్యనారాయణ, వైస్ చైర్మన్ భాస్కర్, కో-కన్వీనర్ మద్దెల ప్రభాకర్, కో-చైర్మన్ రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు. - కవాడిగూడ, మార్చి 22